



దీన్నే తాచుపాము అంటాము. మనం ఎన్నోరకాల నాగులున్నాయంటాము, కాని మనదేశంలో ఉండేవి రెండేజాతులు. ఒకటి సామాన్యంగా పాములవాళ్లు తెచ్చేది. మరొకటి రాజనాగు. నిజానికి 10 జాతుల నాగుబాములున్నా చైనా, ఆఫ్రికా విగతా ప్రాంతాల్లో ఉన్నాయి. పాములన్నిటిలో ప్రసిద్ధమయినది నాగుబామే. మన సంస్కృతిలో కూడా విశిష్టమయిన స్థానం ఆక్రమించుకొంది.

సామాన్య నాగుబాము 5-6 అడుగులుంటుంది. దానితల దగ్గరుండే పక్కటెముకలు విచ్చుకొని దానిపడగ నేర్పరుస్తాయి. ఏదయినా ఉద్రేకం కలిగినప్పుడు ముందుభాగం పైకిఎత్తి పడగవిప్పుతుంది. పడగమీద కళ్ళజోడు ఆకారంలో గుర్తు ఉంటుంది. కొన్నిటికి సున్న ఆకారం కూడా ఈ గుర్తు ఉంటుంది. కొన్నిటికి ఉండనే ఉండదు.

పాము కోరలు మార్పుచెందిన దంతాలే. అవి ఇంజక్షను సూదులు మాదిరిగా ఉంటాయి. నాగుబాముకోరలు పొట్టివి. నిజానికి గట్టిదుస్తులు వేసుకొంటే కొంత రక్షణ ఉంటుంది. కాని మన పల్లెల్లో జోళ్ళులేక, పంచపైకి కట్టుకొని చీకట్లో పోవడంవల్ల వేలాది దీనికాటుకు గురిఅవుతారు.

ఆఫ్రికాలోని నాగుబాములు విషాన్ని పైకి కొంత ముందుకు చిమ్ముతాయి. కంటిలోకి పోతే గ్రుడ్డి అవడము, ఏదైనా గాయంలోకి ప్రవేశిస్తే మానవుడు మరణించడం జరుగుతుంది.

నాగుబాము అంటే ముంగిస గుర్తుకి వస్తుంది. ఎందుకనోగాని ఈ రెండిటికి బద్ధవైరం ఉంది. పాముకాటుకి ముంగిసయినా చనిపోతుంది. అయినా దానికి చక్కని చాతుర్యం, మిక్కిలి మెళుకువ ఉన్నాయి. అది కనబడగానే నాగబాము భయపడుతుంది. ముంగిసేమో ముందుకు ఉరుకుతుంది. పాము కాటువేసే సమయానికి తప్పించుకొని వెనక్కిపోతుంది. అలా చేసి పాముని పూర్తిగా అలియగొడుతుంది. ఆదునుచూసి నాగుబాము మెడ కొరికి వేస్తుంది.

64 వ పేజీ చూడండి

## చెక్కుటద్దం

కానీ విచారకరమైన విషయమేమిటం
వైద్యశాస్త్రం సాధించే విజయాలకుగూ
హద్దంటూ ఒకటి వుండిపోయింది...'
ఇంకా ఆశ్చర్యంగానే వాసంతివై
చూస్తున్నాడు చంద్రమోహన్ 'అదే
టండీ వాసంతిగారూ, అలా చెప్పేశార
ఆంధ్రప్రదేశ్ అవతరణ ఇంక పదిరోజుల
వుందనగా నాకు పెళ్ళయింది. పది పన్నె
డేళ్లయింది గదూ! ఈ పన్నె
డేళ్లలో మా ఆవిడకు మచ్చుకో
సారైనా మెడికల్ ఎయి
అవసరం కాలేదంటే నమ్మాలి మీరు
స్వభావ సిద్ధంగా ఆమెలో నిండై
ఆరోగ్యం తొణికిసలాడుతుండేది. ఇం
నేను చెప్పండి! జలుబు, తలనొప్పి
కళ్ళుతిరగడం—అలాంటి జబ్బులు నే
పిలవకపోయినా పలుకుతాయి. కానీ నే
మందులు తీసుకునిగాదు. అవి నయ
గావడం! మా ఆవిడ తన మాటలతో
వాటిని మటుమాయం చేసివేసేది. 'మీ
మండీ! బాగానే వున్నారే! ఏదీ, లేవండి
అలా పార్కుదాకా వెళ్లొద్దాం' అంటే
యింక పార్కు, పార్కునుంచి గుడి, గు
నుంచీ సినిమా అలా అలా చక్కర్లుగొట్టి
రాత్రి ఏ పదింటికో యిల్లు చేరుకు
వాళ్లం. కాదంటే యిదేం మాయనా
జబ్బోగానీ, యిదొచ్చి రెండు మాసాలైంది
ఇదైనా పెద్ద జబ్బేమీగాదు! తిన్న తిం
బొత్తిగా జీర్ణంకాదంతే! ఆకలి వేయద
లేచి నిల్చోడానికైనా ఓపికుండదు. అంతే
నీరసమన్న మాట! ఐనా యిప్పుడే
చూచారు మీరు!? ఆసుపత్రిలో చేర్చా
ఎంతో నయం కదూ? మధ్యాహ్నమయే
సరికి ఆవురావురంటూ ఆకలిగావడం రెం
రోజులనుంచే! ఆకలి వేయడం ఆరోగ
లక్షణం కదటండీ! ఈ రోజుమధ్యాహ్న
పత్యెడన్నంకూడా తీసుకుంది, డాక్ట
గారి సలహాపైన. అంతెందుకూ, మీ
చూస్తూనే వుండండి వాసంతిగారూ
పదిరోజుల్లో మా ఆవిడకు పరిపూర్ణం
ఆరోగ్యం కుదరడమూ ఖాయమే! అప్పు
మేము మీకందరికీ థేంక్స్ చెప్పి, గుళ్
నాలుగు కొబ్బరికాయలు కొట్టి చకా
యింటికి వెళ్లిపోవడమూ ఖాయమే!'
వాసంతి వింటూనేవుందిగానీ, వి

మాటలన్నీ ఆమె బుర్రకెక్కి వుంటాయా అన్నది సందేహమే!

చివరికామె ఎంతో ప్రయత్నంమీద తన కూమూలు మూడ్స్‌లోకి రాగలిగింది.

'అలాగైతే మీ ఆవిడకి అనారోగ్యం దాపురించి రెండుమాసాలైందంటారా చంద్రమోహన్‌గారూ?' అంటూ ప్రశ్నించిందామె. ఆవేదనా పూర్ణమైన చంద్రమోహం గడ్డం పైకెత్తి చూస్తూ.

'అవునండీ! పాపం, పూర్ గర్ల్. మా నన్నకు నా అన్నవాళ్ళెవరైనా వుంటే వేరుగా వుండేది! ఇటువంటి పిల్లగా పుట్టడగానే తల్లి పోయిందట. ఇటీవల తల్లిగూడా పోయింది. నాకైనా అక్కచెల్లెళ్ళున్నారుగానీ వాళ్ళెక్కడో దూర ప్రాంతాల్లో వున్నారు. మా అన్నయ్యకు ఢిల్లీలో ఉద్యోగం. ఉద్యోగరీత్యా నేనిలా దూరంగా వచ్చింది ఇక్కడ నాకైనా, మా వన్నెనండీ ఏమ్కా...'

ఆ ప్రసంగం జరిగిన తర్వాత వాసంతి చంద్రమోహన్ని చూస్తుండడం క్రమంగా ఎక్కువైయుంది.

సక్కూబాయి ఆరోగ్యానికి సంబంధించి సంతరించుకు న్నట్లు ప్రకటించిన దానికన్నా, ఆవిడ భర్త ప్రకటించే విషయాలంటే వినిపించు రోజులలో ఆమె ఆరోగ్యం చక్కబడింది. సెలవు తీసుకుంటుని వచ్చేసరికి వాసంతి ఉద్యోగంలో లేదు. ఇనకు మరీమరీ థాంక్స్ చెప్పమన్నారట! మార్గరెట్ చెప్పింది.

* * *

రెండునెలలు గడిచాయి. ఒకనాటి సాయంకాలం బజారుగుండా వెళ్తోంది వాసంతి. బట్టల షాపులోంచి వెలుపలికి వస్తున్న సక్కూబాయి ఆమెకు కనిపించింది. మునుపటిలా ఆమెనిప్పుడు సక్కుని ముక్కు కాదనడానికి ధైర్యం చాలటం లేదు. కానీ ఆమెను ప్రక్కనే మెట్లు దిగుతున్న ఆ యువకుణ్ని ఎవరుగ్గాదు క్షుణ్ణంగా పరిశీలనగా చూసిన తర్వాతగానీ అతడు చంద్రమోహన్‌ని పోల్చుకోలే పోయింది వాసంతి కారణం లేకపోలేదు. ఇప్పుడతనికి గడ్డం లేదు. సక్కూబాయి తనముఖం చూసుకోడానికిప్పుడు విలువైన టుప్పం అక్కర్లేదు. ఆ చెక్కిలద్దాలు చాలు!

